ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి: 19 సంచిక : 123 సోమవారం 05, జనవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# శాసన సభలో నిద్రపోతారా?



ఎమ్మెల్యేల తీరుపై
రాంచందర్ రావు సీరియస్!
హిల్ట్ పాలసీపై చర్చ
నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్
పలు అంశాలపై దిశానిర్దేశం
నేడు బీజేపీ స్టేట్
ఆఫీస్ బేరర్ల మీటింగ్

హైదరాబాద్, (ప్రజాస్వరం): రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భాగంగా కృష్ణా నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతుండగా ఎమ్మెల్యేల నిద్రపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

..మిగతా 2లో

# ఒక్క మాటంటే.. బాయ్‌కాట్ చేస్తారా?

ఈ నిర్ణయం అధిష్టానానిదా.. హరీశ్ రావుదా?
కృష్ణా జలాల హక్కులు తగ్గించేలా సంతకం చేసిందెవరు?
దానిపై హరీశ్ క్లారిటీ ఇచ్చి ప్రజెంటేషన్ ఇవ్వాల్సింది
బీఆర్‌ఎస్‌లో ఆయన ఓ గుంపును తయారు చేశారు
ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



02



# ప్రియాంకకు అసోం బాధ్యతలు

స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియామకం
గెలుపు గుర్రాల వేట షురూ
అసోంపై ఏఐసీసీ ప్రత్యేక శ్రద్ధ
బీజేపీకి మరో ఛాన్స్ దక్కకుండా ప్రణాళికలు
ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలకూ చైర్‌పర్సన్లు

02

# వెంటనే డీసీసీ కార్యవర్గ కూర్పు


ఈ నెల 8న టీపీసీసీ విస్తృత స్థాయి మీటింగ్
15 లోపు మండల అధ్యక్షుల నియామకాలు
కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై నిరసనలు
డీసీసీలతో పీసీసీ చీఫ్ జూమ్ మీటింగ్



02

హరీష్‌రావు

# కాళేశ్వరంపై కక్ష గట్టిండ్రు.. పగబట్టిండ్రు



తెలంగాణను గతంలో ఏపీలో కలిపి
కాంగ్రెస్ పార్టీ మరణ శాసనం రాసింది
ఆ పార్టీ తెచ్చిన ఆయకట్టు కన్నా
ఏడున్నర రేట్లు బీఆర్‌ఎస్ సాధించింది
శాసనసభను సీఎం రేవంత్ రెడ్డి
తప్పుదోవ పట్టించారు
మాజీ మంత్రి హరీష్ రావు
నదీ జలాలు – కాంగ్రెస్ ద్రోహులు పేరిట
తెలంగాణ భవన్ లో పవర్ పాయింట్

హైదరాబాద్, (ప్రజాస్వరం): బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో రేవంత్‌రెడ్డి సర్కారు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో సాగునీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ కాంగ్రెస్, సీఎంపై నిప్పులు చెరిగారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టునే పండబెట్టిండ్రని కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ పదేళ్లపాటు అపరభగీరథుడిలా కష్టపడి నిర్మించిన ప్రాజెక్టులను

..మిగతా 2లో

# కేసీఆర్ సంతకం తెలంగాణకు శాపం

కృష్ణా జలాల ఒప్పందాలపై బీఆర్ఎస్‌పై జూపల్లి విమర్శలు
299 టీఎంసీలకే ఎందుకు ఒప్పుకున్నారు? అంటూ నిలదీత
చర్చకు భయపడి అసెంబ్లీకి దూరమయ్యారని ఆరోపణ
తెలంగాణ రైతుల ప్రయోజనాలే మా లక్ష్యమంటూ స్పష్టం

హైదరాబాద్, (ప్రజాస్వరం): కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఒప్పందాలు తెలంగాణ రైతాంగం పాలిట శాపంగా మారాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. ఎన్టీవీతో మాట్లాడిన ఆయన, కృష్ణా జలాల కేటాయింపులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావుల వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోవడం వెనుక వారి బండారం

..మిగతా 2లో



# అలా అయితే.. కాంగ్రెస్‌ను ఎన్నిసార్లు ఉరి తీయాలి



03

కరువు నేలల్లో
సిరులు పండించిన
పరిపాలకుడు కేసీఆర్
పవర్ పాయింట్
ప్రజెంటేషన్‌లో
బీఆర్ఎస్ వర్కింగ్
ప్రెసిడెంట్
చెక్ డ్యాములు పేల్చేసే
చెత్త ప్రభుత్వమంటూ
కాంగ్రెస్ పై ఫైర్

# ఒలింపిక్స్‌కు మేం రెడీ

2036 పోటీలకు ఆతిథ్యం ఇస్తాం
పదేళ్లలో అంతర్జాతీయ
క్రీడలకు భారత్ వేదికైంది
ఒలింపిక్స్‌ను కూడా
సమర్ధవంతంగా నిర్వహిస్తాం
2030లో కామన్వెల్త్
గేమ్స్ జరగనున్నాయి
వాలీబాల్ ఛాంపియన్‌షిప్
పోటీల ప్రారంభంలో ప్రధాని మోదీ



వారణాసి, (ప్రజాస్వరం): భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. 2036లో జరిగే పోటీలను నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నది. దీనికి సంబంధించి ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2036 ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధం అవుతున్నదని తెలిపారు. గత పదేళ్లలో 20కి పైగా అంతర్జాతీయ క్రీడా పోటీలను నిర్వహించామని వివరించారు. 2030లో కామన్వెల్త్ గేమ్స్

..మిగతా 2లో

# సీఎం రేవంత్ స్పీచ్‌కు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుంది ..

రేవంత్ ప్రసంగంతో
బీఆర్ఎస్‌లో కలకలం
కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్
ఘాటు వ్యాఖ్యలు
కేసీఆర్ క్షేమం కోరుకున్నది
కాంగ్రెస్‌నేనంటూ స్పష్టం
పదేళ్ల బీఆర్ఎస్ పాలన
'సర్వంస్వాహా' అంటూ విమర్శ



హైదరాబాద్, (ప్రజాస్వరం): తెలంగాణ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం బీఆర్ఎస్ శ్రేణుల్లో, ముఖ్యంగా కల్వకుంట్ల కుటుంబంలో ప్రకంపనలు సృష్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని లోపాలను, అవినీతిని ముఖ్యమంత్రి ఎండగట్టడంతో కేటీఆర్, హరీష్ రావులకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీని ఉరి తీయాలంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "తెలంగాణ

..మిగతా 2లో

# తర్వాత మీరే..

ఇంకా కొన్ని దేశాలు అమెరికాలోకి
డ్రగ్స్ పంపుతున్నాయి
ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి
ప్రత్యర్థి దేశాలకు ట్రంప్ వార్నింగ్
వెనెజులాపై దాడుల
నేపథ్యంలో కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్, (ప్రజాస్వరం): వెనెజులాపై అమెరికా సైన్యం జరిపిన దాడులపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కట్టుదిట్టమైన


..మిగతా 2లో



# కాళేశ్వరంపై కక్ష గట్టిండ్రు.. పాలమూరుపై పగబట్టిండ్రు

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నరు. కాళేశ్వరంపై కక్ష గట్టిండ్రు. పాలమూరుపై పగ బట్టిండ్రు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన రిటైర్డ్ సీడబ్ల్యూసీ (సెంట్రల్ వాటర్ కమిషన్) చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్‌రావు నీళ్లునిజాలు అనే పుస్తకం రాశారు. అలాంటి నిపుణుల సలహాలతో పాలమూరురంగారెడ్డికి, కాళేశ్వరానికి కేసీఆర్‌గారు రూపకల్పన చేశారు. అసుంటి ప్రాజెక్టులో మేడిగడ్డ వద్ద ఇయ్యాల రెండు పిల్లర్లు కుంగిపోతే మొత్తం కాళేశ్వరాన్నే పండబెట్టిండ్రు' అని హరీశ్‌రావు విమర్శించారు.
'వందా రెండు వందల కోట్లు ఖర్చుపెడితే ఐదారు లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నా, ఈ రెండేళ్లలో రెండు రూపాయలు కూడా ఇయ్యలే. రైతాంగం మీద, ఉత్తర తెలంగాణ మీద నువ్వు పగబట్టినవ్. మేడిగడ్డ బ్యారేజీ లేకపోయినా నదీ ప్రవాహం నుంచి గూడా కన్నెపెల్లి పంప్‌హౌస్‌ను నడిపి నీళ్లిచ్చే అవకాశం ఉన్నా కావాలనే కాళేశ్వం మీద కక్షగట్టి పండబెడుతున్నవ్. విద్యాసాగర్ రావు సలహా మేరకు.. కేసీఆర్‌గారు శ్రీశైలం దన్నుతో మన రాష్ట్రానికి మేలు జరుగుతదని భావించి పాలమూరు ప్రాజెక్టును కడితే రెండేళ్ల నుంచి పట్టించుకున్న పాపానపోలేవ్. ఇయ్యాల ప్యాకేజీ 3 కింద ఉన్న ఓ బుడ్డ కాలువను పూర్తి చేస్తే 50 టీఎంసీల నీళ్లు నిలుపుకునే అవకాశం ఉండె. ఆ అవకాశాన్ని నువ్వు కాలరాసినవ్. పాలమూరుపై పగబట్టినవ్' అని ఆయన సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు.




# ఒలింపిక్స్‌కు మేం రెడీ

మొదటిపేజీ తరువాయి



కూడా భారత్‌లోనే జరగనున్నాయని చెప్పారు. అండర్ 17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందని గుర్తు చేశారు.

**గుజరాత్‌లో నిర్వహించాలని ప్లాన్**

ఒలింపిక్స్ పోటీల నిర్వహణకు 2019 నుంచే భారత్ ఆసక్తి చూపుతున్నది. దీనికోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నది. 2023లో ముంబైలో జరిగిన సమావేశంలో బిడ్ ప్రయత్నాలు చేసింది. ఇప్పటికే ఆసియా, కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించిన అనుభవం మనకు ఉన్నది. అలాగే, అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి స్టేడియాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అహ్మదాబాద్ కేంద్రంగా 2036 ఒలింపిక్స్ ఈవెంట్ జరిపేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఈ మెగా ఈవెంట్ కోసం రూ.34,700 కోట్ల నుంచి రూ.60 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవసరం అవుతుందని అంచనా. ఒలింపిక్స్ పోటీలను మనం నిర్వహిస్తే, దేశ ఆర్థిక వ్యవస్థతోపాటు పర్యాటక రంగం పుంజుకుంటుందని కేంద్రం భావిస్తున్నది. అయితే, 2036 పోటీల నిర్వహణ కోసం జర్మనీ, ఇండోనేషియా, టర్కీ కూడా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ పోటీని తట్టుకుని భారత్ దక్కించుకుంటుందా అనేది చూద్దాం.



# శాసన సభలో నిద్రపోతారా?

మొదటిపేజీ తరువాయి

రాంచందర్ రావు సీరియస్ అయినట్లు సమాచారం. శనివారం జరిగిన సభలో ఎమ్మెల్యేలు కునుకు తీసిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో ఎమ్మెల్యేల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇక, సోమవారం అసెంబ్లీలో హిల్ట్ పాలసీపై చర్చ ఉన్న నేపథ్యంలో రాంచందర్ రావు ఆదివారం ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. నదీ జలాలపై అధికార, ప్రతిపక్ష పార్టీలను కార్నర్ చేయడంలో బీజేపీ విఫలం అయ్యిందనే చర్చ జరుగుతుండడంతో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్టు తెలిసింది.

**నేడు స్టేట్ ఆఫీస్ బేరర్ల సమావేశం**

ఇవాళ రాంచందర్ రావు అధ్యక్షతన బీజేపీ స్టేట్ ఆఫీస్ బేరర్ల సమావేశం జరగనున్నది. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ హాజరవ్వనున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు సమాచారం. అలాగే రాబోయే మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలపై రాంచందర్ రావు, అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేయనున్నారు. బూత్ స్వశక్తీకరణపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా నేతల మధ్య గ్యాప్, పార్టీ బలోపేతంపైనా దిశానిర్దేశం చేసే అవకాశాలున్నట్లు సమాచారం.

**లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు**

మరోవైపు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు దివ్యాంగులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో దివ్యాంగుల సమస్యలు దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.6 వేలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ విస్మరించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

# ఒక్క మాటంటే.. బాయ్‌కాట్ చేస్తారా?

- ఈ నిర్ణయం అధిష్టానానిదా.. హరీశ్ రావుదా?
- కృష్ణా జలాల హక్కులు తగ్గించేలా సంతకం చేసిందెవరు?
- దానిపై హరీశ్ క్లారిటీ ఇచ్చి ప్రజెంటేషన్ ఇవ్వాల్సింది
- బీఆర్ఎస్‌లో ఆయన ఓ గుంపును తయారు చేశారు
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, (ప్రజాస్వరం):

హరీశ్ రావును తిడితే అసెంబ్లీ సమావేశాలను వాకౌట్ చేయడం ఏంటని బీఆర్ఎస్ నేతలపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఇదంతా బీఆర్ఎస్ డ్రామాగా పేర్కొన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా సూర్యాపేటలో మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ బాయ్‌కాట్ హరీశ్ రావు నిర్ణయమా, బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా అని నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే చరిత్రలో క్షమించరాని తప్పు చేసినట్లేనని పేర్కొన్నారు. అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెట్టి ప్రజలకు వివరించడం ఏంటని ప్రశ్నిచారు. తెలంగాణకు 3 శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీశ్ రావు సంతకం చేశారా లేదా అంటూ కవిత నిలదీశారు. జూరాల నుంచి శ్రీశైలానికి ఇన్ టేక్ పాయింట్‌ను ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలని అడిగారు. కేసీఆర్‌ను టెర్రరిస్ట్‌తో పోల్చితే తానే రియాక్ట్ అయ్యానని, బీఆర్ఎస్ నుంచి ఎవరూ స్పందించలేదని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో అసెంబ్లీలో ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు చెప్పిందని మండిపడ్డారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్రకు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణా నది నీళ్ల అంశంపై చర్చించాలని అన్నారు. సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి అనుచరులు గుడులను, చెరువులను కూడా వదలలేదని కవిత ఆరోపించారు. హరీశ్ రావు, జగదీశ్ రెడ్డిపై తనకు వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదని పేర్కొన్నారు. అడ్డగోలుగా అవినీతి చేసిన వారిపైనే తాను మాట్లాడుతానని కవిత తెలిపారు.

# ప్రియాంకకు అసోం బాధ్యతలు

- స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియామకం
- గెలుపు గుర్రాల వేట షురూ
- అసోంపై ఏఐసీసీ ప్రత్యేక శ్రద్ధ
- బీజేపీకి మరో ఛాన్స్ దక్కకుండా ప్రణాళికలు
- ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలకూ చైర్‌పర్సన్లు



న్యూఢిల్లీ,(ప్రజాస్వరం):

ఈ ఏడాది అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఇదే క్రమంలో ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకున్నది. అసోం బాధ్యతలను ఎంపీ ప్రియాంక గాంధీకి అప్పగించింది. అలాగే, కేరళకు మాజీ ఎంపీ మధుసూదన్ మిస్త్రీని, తమిళనాడు, పుదుచ్చేరిలకు ఛత్తీస్‌గఢ్ మజీ డిప్యూటీ సీఎం టీఎస్ సింగ్ దేవ్‌ను ఎంపిక చేసింది. పశ్చిమ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడిగా బీకే హరిప్రసాద్‌ను నియమించింది. అభ్యర్థుల ఎంపిక, గెలుపు గుర్రాల అన్వేషణే లక్ష్యంగా వీరంతా పని చేయనున్నారు.

**అసోంపై ఫుల్ ఫోకస్**

అసోంలో గత రెండు పర్యాయాలుగా బీజేపీ గెలుస్తున్నది. ఈసారి హ్యాట్రిక్ దక్కకుండా చేసేందుకు ఏఐసీసీ ప్రియాంక గాంధీని రంగంలోకి దింపింది. కొత్త పంథాలో పార్టీని విజయం వైపు నడిపిస్తారన్న నమ్మకంతో ఉన్నది. మొత్తం 126 స్థానాలు ఉన్న అసోంలో ఈ ఏడాది మే 20తో అసెంబ్లీ గడువు ముగుస్తున్నది. బీజేపీని ఓడించేందుకు ఏఐయూడీఎఫ్ తదితర ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ జత కడుతున్నది.

# సీఎం రేవంత్ స్పీచ్‌కు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుంది ..

మొదటిపేజీ తరువాయి



ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడిని ఉరి తీయాలని అనడం కేటీఆర్ నీచ మనస్తత్వానికి, విశ్వాసఘాతకానికి నిదర్శనం. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే రకం నీది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సంపదను దోచుకున్న వారిని ఉరి తీసినా తప్పులేదని రేవంత్ రెడ్డి అన్నది కేవలం అవినీతి తీవ్రతను చెప్పడానికే తప్ప, ఎవరి చావును కోరుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు.
కేసీఆర్ చావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడూ కోరుకోలేదని, కేసీఆర్ కాలు విరిగినప్పుడు స్వయంగా వెళ్లి పరామర్శించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని ఆది శ్రీనివాస్ హితవు పలికారు. మానవత్వం గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని 'సర్వభ్రష్ట ప్రభుత్వం' అని కేటీఆర్ విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. "మీది పదేళ్ల పాటు సాగిన 'సర్వస్వాహా' ప్రభుత్వం. అందుకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఇంటికి సాగనంపారు. కేటీఆర్ తన అసహనాన్ని తగ్గించుకుని, మైండ్ కంట్రోల్‌లో పెట్టుకోవాలి. లేదంటే ప్రజలు నీకు మతి తప్పిందని భావిస్తారు" అని హెచ్చరించారు. తెలంగాణ ఛాంపియన్లుగా చెప్పుకునే కల్వకుంట్ల కుటుంబం, అసెంబ్లీలో వారి అవినీతి చరిత్ర బయటపడటంతో ఆగం ఆగం అవుతున్నారని ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ సంతకం తెలంగాణకు శాపం

మొదటిపేజీ తరువాయి



బయటపడుతుందనే భయం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు.
కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని కేసీఆర్ ఏ ఉద్దేశంతో సంతకం చేశారని జూపల్లి ప్రశ్నించారు. "తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగింది. అన్నీ తెలిసిన మేధావిని అని చెప్పుకునే కేసీఆర్, మన వాటాగా రావాల్సిన 500 టీఎంసీలకు పైగా జలాలను వదిలేసి, తక్కువ నీటికే ఎందుకు ఒప్పుకున్నారు?" అని ఆయన నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావించి, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లాలూచీ పడ్డారని ఆయన ఆరోపించారు.
హరీష్‌రావు మాట్లాడుతున్న మాటల్లో ఏమాత్రం పొంతన లేదని జూపల్లి ఎద్దేవా చేశారు. ఒకసారి 50:50 నిష్పత్తి అని, మరోసారి 69 శాతం వాటా అని, తీరా చూస్తే 299 టీఎంసీల ఒప్పందానికి అంగీకరించారని.. ఇలా పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దక్షిణ తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరు, నల్గొండ జిల్లాలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు ఆహ్వానించినప్పటికీ, బీఆర్ఎస్ నేతలు సభను బహిష్కరించడం వారి పిరికితనానికి నిదర్శనమని జూపల్లి అన్నారు. "చర్చకు వస్తే వాస్తవాలు ఆధారాలతో సహా బయటపడతాయి. 30 ఏళ్ల రికార్డులు సమర్పించడంలో మీరు చేసిన విఫల యత్నాలు, కేంద్రం అడిగిన ప్రశ్నలకు మీరు చెప్పలేకపోయిన సమాధానాలు బట్టబయలవుతాయి. అందుకే బండారం బయటపడతదనే భయంతోనే మీరు అసెంబ్లీకి ముఖం చాటేస్తున్నారు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.
గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల నిలిచిపోయిన ప్రాజెక్టులను, నిధుల కేటాయింపులను ప్రస్తుతం తమ ప్రభుత్వం సరిదిద్దుతోందని జూపల్లి తెలిపారు. కనీసం 45 టీఎంసీల వినియోగం విషయంలోనైనా స్పష్టమైన క్లియరెన్స్ తెచ్చుకుని, పాలమూరు ఎత్తిపోతల పనులను వేగవంతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన చారిత్రక తప్పిదాలను సరిదిద్ది తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు.

# వెంటనే డీసీసీ కార్యవర్గ కూర్పు

- ఈ నెల 8న టీపీసీసీ విస్తృత స్థాయి మీటింగ్
- 15 లోపు మండల అధ్యక్షుల నియామకాలు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై నిరసనలు
- డీసీసీలతో పీసీసీ చీఫ్ జూమ్ మీటింగ్


హైదరాబాద్, (ప్రజాస్వరం):

ఈ నెల 8న టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం గాంధీభవన్‌లో జరగనున్నది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌లతో పాటు టీపీసీసీ కార్యవర్గం మొత్తం పాల్గొంటుంది. ఈ మేరకు ఆదివారం మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లు అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులతో, టీపీసీసీ ఉపాధ్యక్షులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. వెంటనే డీసీసీ కార్యవర్గ కూర్పు చేసి ఈ నెల 8వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ కార్యక్రమాలు పూర్తి స్థాయి నివేదికలు అధిష్టానానికి అందించాలన్నారు. అంతేగాక 15వ తేదీ లోగా మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండే లీడర్లను ఎంపిక చేయాలన్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జాతీయ ఉపాధి పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఏఐసీసీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రచించాలని చెప్పారు.




# తర్వాత మీరే..

మొదటిపేజీ తరువాయి



అమెరికా సైన్యం మదురోను ఎత్తుకొచ్చిందని అన్నారు. భూమి మీద ఇంత గొప్ప ఆపరేషన్ తామే చేయగలమని చెప్పారు. ఆపరేషన్‌ను లైవ్‌లో చూశానని, అదో అద్భుతమైన టీవీ షో అని అన్నారు. వెనెజులాను తామే నడిపిస్తామని ఈ సందర్భంగా ట్రంప్ చెప్పారు. న్యాయబద్ధంగా సురక్షితమైన అధికార మార్పిడి జరిగే వరకు వెనెజులా తమ అధీనంలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇక, లాటిన్ అమెరికాలోని ప్రత్యర్థి దేశాలకు వార్నింగ్ కూడా ఇచ్చారు. కొలంబియా, మెక్సికో, క్యూబా లాంటి దేశాలు డ్రగ్స్ తయారు చేస్తూ అమెరికాకు పంపుతున్నది వివరించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేకపోతే వెనెజులా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.




## భీంగల్ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

**భీంగల్ జనవరి 04(ప్రజాస్వరం):**

భీంగల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పని చేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షులుగా మల్లెల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా దశ ,చెప్పెల లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బండి మనోహర్, కోశాధికారిగా అన్నారం భానుచందర్ గౌడ్, సహాయక కార్యదర్శులుగా గుర్రం విజయ్,జంబుక రాజారామ్, సలహాదారులుగా సున్నపు ఓంకార్, నవీన్, హరీష్, విశ్వనాధ్, రఘు, కలిదాస్, మధు, విజయ, దివ్య ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## సదాశివ రెడ్డి పెద్దకర్మ లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్

**బంగారుపాళ్యం జనవరి 04(ప్రజాస్వరం)**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి తండ్రి సదాశివరెడ్డి పెద్దకర్మలో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, బంగారుపాళ్యం మండలం పార్టీ కన్వీనర్ రామచంద్రా రెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రభు నాయుడు, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ట్రేడ్ యునియన్ ఉపాధ్యక్షుడు అన్న, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు అరుణామల్ రెడ్డి, మండల ట్రేడ్ యునియన్ అధ్యక్షుడు రియాజ్, యువ నాయకులు భాష్యం లోకేష్ చౌదరి, సల్మాన్ తదితరులు నివాళులు అర్పించారు.

## ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేల కొరగాలి:సంగిశెట్టి క్రిస్టఫర్

**వలిగొండ జనవరి 04(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులు నేటికీ అనేకమంది ఒక్కొక్కరు నేలకు ఒరుగుతున్నారని ఇంకా ఎంతమంది నేలకు ఓరగాలని మలి దశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆదివారం ఉద్యమకారుడు నోముల నర్సిరెడ్డి మృతి చెందడంతో డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులు రాలిపోతుంటే నేటికీ పాలకులు ఉద్యమ సాధకులను పట్టించుకోక పోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నోముల నర్సిరెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే ఉద్యమకారులను గుర్తించడానికి వెంటనే కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మారగోని శ్రీనివాస్ గౌడ్, శీలం స్వామీ, ఎక్కల శ్రీనివాస్, ఈతాప మల్లేశం, పబ్బు నరసింహా, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుడు నర్సిరెడ్డికి కన్నీటి వీడ్కోలు:డాక్టర్ చెరుకు సుధాకర్

**వలిగొండ జనవరి 04(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి రాష్ట్ర సాధన ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వలిగొండ మండలం ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి అనారోగ్యం వలన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందరు ఉద్యమకారుడు మృతి చెందారన్న వార్త తెలియడంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పిడి యాక్ట్ పెట్టిన లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ యోధుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ఆదివారం నోముల నర్సిరెడ్డి పార్థివ దేహం పై పుష్పగుచ్చం పెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలు వృధా కావన్నారు చరిత్రలో ఉద్యమకారులు నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మరో ఉద్యమకారుడు టీయూజెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆంధ్రప్రభ రిపోర్టర్ పడమటి దామోదర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, పలుసం రమేష్, కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండు, నరేష్ రెడ్డి, ఈతప మల్లేశం, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మారగొని శ్రీనివాస్ గౌడ్, పబ్బు నరసింహ, శీలం స్వామి, ఎక్కల దేవి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అలా అయితే.. కాంగ్రెస్‌ను ఎన్నిసార్లు ఉరి తీయాలి

- **కరువు నేలల్లో సిరులు పండించిన పరిపాలకుడు కేసీఆర్**
- **పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**
- **చెక్ డ్యాములు పేల్చేసే చెత్త ప్రభుత్వమంటూ కాంగ్రెస్ పై ఫైర్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

కరువు నేలల్లో సిరులు పండించి రైతుల జీవితాల్లో సంతోషాన్ని నింపిన గొప్ప పరిపాలకుడు కేసీఆర్.. అలాంటి కేసీఆర్ ను తిడుతున్న వారిని ఎన్నిసార్లు ఉరితీయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్ లో 'నదీ జనాలుకాంగ్రెస్ ద్రోహాలు'అంశంపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ను ఎన్నిసార్లు ఉరితీయాలని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని.. 420 హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 420 సార్లు ఉరితీయాలని అన్నారు.

**చెక్ డ్యాములను పేల్చేసే చెత్త ప్రభుత్వం**

చరిత్రలో ఎన్నో చూశాం కానీ చెక్ డ్యామ్‌లను పేల్చేసే ఇలాంటి చెత్త ప్రభుత్వం ఇంకెక్కడా చూడలేమని కేటీఆర్ అన్నారు. నదీజలాలపై కాంగ్రెస్ దశాబ్దాలుగా చేస్తున్న ద్రోహాలకు కొన్ని వాస్తవాలు తెలంగాణ ప్రజల ముందు పెడుతున్నామని చెప్పారు. అవమానాలు భరించి ఆకలి బాధలు మాయం చేసిన మహానాయకుడు, తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన నాయకుడు, రైతుబంధు కేసీఆర్ ను రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

**కూల్చివేతలు, పేల్చివేతలే..**



సమైక్య వాదుల బూట్లు పాలిష్ చేసిన అల్పుడి చేతిలో తెలంగాణ ఉండటం బాధగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి బేసిన్లు, బేసిక్స్ తెలవదని ఎద్దేవా చేశారు. వట్టెం, సుంకిశాలకు నష్టం జరిగితే బాగు చేయలేని అసమర్థ నాయకుడని విమర్శించారు. పేల్చివేతలు, కూల్చివేతలు, ఎగవేతలు తప్ప రాష్ట్రంలో ఏమీ జరుగడం లేదని కేటీఆర్ ఆరోపించారు.

## ఇంటికో మనిషి... ప్రతి ఊరికి ఒక బండి జనవరి 18న చలో ఖమ్మం సీపీఐ గర్జన

**షాబాద్, జనవరి 04(ప్రజాస్వరం):**

సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి పిలుపునిచ్చారు. ఇంటికో మనిషి - ప్రతి ఊరికి ఒక బండి నినాదంతో కార్మిక వర్గం, కష్టజీవులు చలో ఖమ్మం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గురువారం షాబాద్ మండల కేంద్రానికి చేరుకున్న జీపు జాత సమావేశం సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కె. రామస్వామి మాట్లాడుతూ, భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి శతవసంతాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఖమ్మంలో ఈ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అనేది రాజరిక వ్యవస్థలకు, భూస్వామ్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చారిత్రక పార్టీ అని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగాలు చేసిన వీరులంతా కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. "బాంచను దొర నీ కాళ్లు మొక్కుతా" అనే అవమానకర పరిస్థితుల నుంచి తలెత్తుకొని తిరిగే స్థాయికి సమాజం చేరిందంటే, అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమేనని స్పష్టం చేశారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని, స్వాతంత్ర్యం అనంతరం కూడా దేశవ్యాప్తంగా కార్మిక వర్గ, రైతు, ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తూ ముందుండి పోరాడుతోందని తెలిపారు. ఈ జీపు జాత షాబాద్ మండలంలోని వివిధ గ్రామాల గుండా సాగుతూ మొయినాబాద్ మండలానికి చేరుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, మాజీ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, మన్మరి వార్డు మెంబర్ వెంకటేష్, ఆనందం, రుక్కయ్య, సహాయ కార్యదర్శులు నరసింహులు, రాములు, పాండు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## శంకర్ పల్లి మున్సిపాలిటీపై రెండో సారి గులాబీ జెండా ఎగురవేద్దాం:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.

**శంకర్ పల్లి జనవరి 04(ప్రజాస్వరం):**

బలమైన నాయకత్వం, క్యాడర్, ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది. మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు. మున్సిపాలిటీ లలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అధ్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు. త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ సర్పంచ్ బిసొల్లా శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాల కృష్ణ, ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ లో లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

**వలిగొండ జనవరి 04(ప్రజాస్వరం):**

వలిగొండ మండల పరిధిలోని నరసాపూర్ గ్రామ శివారులో ఆదివారం లారీ ఢీకొని పల్సర్ బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారని ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నర్సాపురం గ్రామ సమీపంలో బోరబండగూడెం శివారులో లారీ ఢీకొనడంతో సాయి కిరణ్ లారీ ఢీకొనడంతో అతని తలపైగా వెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు.అదేవిధంగా బోల్ల దీక్షిత్ కుడి తొడ మరియు పొత్తికడుపు పై లారీ యొక్క రెండవ వరుసలోని టైర్ వెళ్లడంతో తీవ్ర గాయాలపాలయి అక్కడికక్కడే మృతి చెందాడని వారు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు లారీ డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎస్సై యుగెందర్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## కుక్కల దాడిలో రెండు జింకలు మృతి

- **తిమ్మక్‌పల్లి గ్రామ పరిసరాల్లో కలకల**

**దౌల్తాబాద్ జనవరి 4( ప్రజాస్వరం )**

తిమ్మక్‌పల్లి గ్రామ శివారులో వీధి కుక్కల దాడికి రెండు జింకలు మృతి చెందడం కలకలం రేపింది. మేత కోసం గ్రామ పరిసరాలకు వచ్చిన జింకలపై వీధి కుక్కలు గుంపుగా దాడి చేయడంతో అక్కడికక్కడే రెండు జింకలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ బీట్ అధికారులు వేణు, జహంగీర్ ఆదివారం సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.మృతిచెందిన జింకల మృతదేహాలకు పంచనామా నిర్వహించి దౌల్తాబాద్‌కు తరలించారు. తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు అటవీ అధికారులు తెలిపారు. గ్రామాల్లో వీధి కుక్కల సంఖ్య పెరగడం వల్ల చిన్నపిల్లలతో పాటు వన్యప్రాణులకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని అటవీ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు కూడా సహకరించాలని వారు కోరారు. ఈ ఘటనతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. వీధి కుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు





## మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గా
# మన్నే కళ్యాణ్ ఏకగ్రీవం....

• **పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి.**

**తూప్రాన్ జనవరి 4(ప్రజాస్వరం)**

మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గా మనోహరబాద్ (మం)కొనయిపల్లి సర్పంచ్ మన్నే కళ్యాణ్ ను ఆదివారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మాసాయిపేట లోని ఓ ఫామ్ హౌస్ లో మెదక్ జిల్లా సర్పంచులు సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ఆశదీపక్ రెడ్డి హాజరయ్యారు మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాసాయిపేట సర్పంచ్ కృష్ణ రెడ్డి కి బాధ్యతలు స్వీకరించారు వెల్దుర్తి మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నూతన జిల్లా అధ్యక్షులు గా మన్నే కళ్యాణ్ ను ప్రకటించిన రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఆశదీపక్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఆవుల రాజిరెడ్డి





# మెదక్ సీఎస్ఐ చర్చ్ భక్తుల సందడి...

**మెదక్ జనవరి 04 (ప్రజా స్వరం)**

ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్ద చర్చ్ గా ప్రసిద్ధి గాంచిన మెదక్ సీఎస్ఐ చర్చ్ మహా దేవాలయంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ బీటర్ ఇంచార్జీ శాంతయ్య ఆధ్వర్యంలో వాక్య సందేశం అందజేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చిన క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రైస్తవ భక్తులు, పర్యాటకులతో సందడిగా మారింది. ఈ తరుణంలో ముందుగా చర్చ్ ముందు భాగంగా లో గల సిలువ వద్ద కొబ్బరి కాయలు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్చ్ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఆవుల రాజిరెడ్డి

**మాసాయిపేట్ జనవరి 04 (ప్రజాస్వరం)**

గత ప్రభుత్వంలో ఏ పథకాలు వచ్చినా బిఆర్ఎస్ నాయకుల చేతివాటం ఉండేది అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మెదక్ జిల్లా మాసాయిపేటలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా రావడం జరిగింది మాసాయిపేట గ్రామంలో 49 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో 25 వేల కోట్ల బడ్జెట్ ఏమైందని మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా రేషన్ కార్డులు మంజూరు చేసిన దాకా లేవని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డును మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ వెంకటేష్,మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు





## కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన..

• **గజ్వేల్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడని కేసీఆర్ మాకొద్దు అంటూ ప్రకార్డుల నిరసన..**

**గజ్వేల్ మర్కుక్ జనవరి 04 ప్రజాస్వరం**

గజ్వేల్ సమస్యలపై పట్టించుకోని కేసీఆర్ అలాగే అసెంబ్లీలో చర్చించకుండా ఫామ్ హౌస్ కి పరిమితమయడని సిద్దిపేట డిసిసి అధ్యక్షులు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు సంవత్సరాల్లో అసెంబ్లీకి పోవడం లేదని గజ్వేల్ నియోజకవర్గ సమస్యలు పట్టించుకోవడంలేదని అసెంబ్లీలో చర్చించడం లేదని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు తుముకుంట ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవల్లి లోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడి చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లి సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్హౌస్ ను బద్దలు కొడతామని హెచ్చరించారు.పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను వెలగొట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

• **మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్**

**గజ్వేల్/మార్కుక్ జనవరి 04 ప్రజాస్వరం**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల నర్సింలు(60) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ ఆదివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు సిలివేరి కిష్టయ్య గౌడ్,మ్యాకల శ్రీనివాస్,కొండనోళ్ల కర్ణాకర్, రవి,కుమ్మరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ధరణి ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

**జగదేవ్ పూర్,ప్రజాస్వరం,జనవరి 04:**

జగదేవ్ పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో శ్రీ ధరణి ఫర్టిలైజర్స్ ప్రోపరేటర్ ఉపేందర్ ,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో రైతులకు సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందుతూ అన్ని వేళలో రైతులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,అందిస్తూ వారి సేవలు రైతులకు ఎంతో దోహదపడుతుందని వారిని గ్రామస్తులు అభినందించారు.అలాగే రైతులకు రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల విద్యాధర్ ,ఉప సర్పంచ్ నాగరాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్ కుమార్,రాములు,మాజీ సర్పంచ్లు రజిత రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ,శివకుమార్, పాండు,కనకయ్య,కర్ణాకర్,రమేష్, ఆశోక్ ,నాదం ,మురళి,చందు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్

**నార్సింగి జనవరి 04 (ప్రజా స్వరం)**

రోడ్డు భద్రతా నియమాలు మన భద్రత కోసమేనని, పాటిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించ వచ్చని ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పి డి.వీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఆటో స్టాండ్ వద్ద నిర్వహించామని ఏఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, ప్రజలకు వాహనాలు నడిపే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు, వాహన చట్టం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. కొద్ది పాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడి పోతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే కలిగే నష్టాల గురించి వివరించారు. వాహనదారుల తీసుకోవలసిన జాగ్రత్తలును వివరిస్తూ ఫోర్ వీలర్ నడిపే వ్యక్తులు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, అన్ని వాహన చోదకులు వేగ పరిమితులను అనుసరించాలని, రహదారి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణీత వేగంతో వెళ్లాలని అన్నారు. వాహనం కండిషన్ ను తప్పకుండా తనిఖీ చేసుకోవాలని సూచించారు. రోడ్డు పై ఇతర వాహన డ్రైవర్ల చర్యలను అంచనా వేసి చురుకుగా ప్రతిస్పందించడానికి ఏకాగ్రతతో ఉండాలని ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఖాజా జహంగీర్, రమేష్, అజ్జు తో పాటు ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు హాజరైన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చెరు, జనవరి 04 (ప్రజా స్వరం)**

జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు మాద్రి పృథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణను పెంపొందించే ఉత్తమ క్రీడ అని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింతగా దృష్టి సారించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువ ప్రతిభను వెలికి తీసి, భవిష్యత్తులో దేశానికి గర్వకారణంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డివైన్ వర్డ్ సెంటర్ చర్చి ప్రహరీ గోడ ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,జనవరి 04(ప్రజా స్వరం)**

పటాన్ చెరు నియోజకవర్గం డివిజన్ పరిధిలోని డివైన్ వర్డ్ సెంటర్ చర్చి ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే పాల్గొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభు కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్‌తో పాటు సీనియర్ నాయకులు పాండు, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి పాల్గొన్నారు. చర్చి పాస్టర్ సిరిల్, శ్రీనివాస్ తదితరులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పోలీస్ స్టేషన్ యథావిధిగా కొనసాగించడం సంతోషదాయకం

- **నిరసనలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి**

**బొల్లారం, జనవరి 04(ప్రజా స్వరం)**



ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించేందుకు అధికారులు అంగీకరించడం ఎంతో సంతోషకరమని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల బొల్లారం ప్రజల తరఫున నిర్వహించిన ధర్నాకు అధికారులు సానుకూలంగా స్పందించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బొల్లారం ప్రాంతంలో సుమారు 350 పరిశ్రమలు, 70 వేల జనాభా, 25 కాలనీలు ఉండగా, గత 40 సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్ ప్రజలకు భద్రత కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. వివిధ రకాల నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ఈ ప్రాంతంలో పోలీస్ స్టేషన్ ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎట్టకేలకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పోలీస్ స్టేషన్ కొనసాగింపుకు అంగీకరించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు వి. వేణుపాల్ రెడ్డి, బి. సంధ్య జైపాల్ రెడ్డి, టి. సాయి కిరణ్ రెడ్డి, బి. శైలజ పుండరికం, అలాగే అ రూర్ బాలమణి, రత్నం బీరప్ప యాదవ్, మన్నే సతీష్ ముదిరాజ్, వి. శ్రీకాంత్ యాదవ్, ప్రభు నాయక్, మాజీ ఎంపీటీసీ యాదగిరి గౌడ్, నాయుడు, వివిధ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బొల్లారం ప్రజల భద్రతే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పోరాటం చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# కాలుష్య సమస్యపై తేల్చకుంటే ఎన్నికలు బహిష్కరిస్తాం: దోమడుగు గ్రామస్తుల సంచలన నిర్ణయం

**పటాన్ చెరు,జనవరి 04,( ప్రజా స్వరం**

సంగారెడ్డి జిల్లా లో గత పన్నెండేళ్లుగా దోమడుగు గ్రామాన్ని పట్టిపీడిస్తున్న హెటెరో వంటి పరిశ్రమల కాలుష్య సమస్యపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గ్రామస్తులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు రాబోయే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరించాలని దోమడుగు గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం దోమడుగు గ్రామంలో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ (KVPC) ఆధ్వర్యంలో కన్వీనర్లు మద్ది బాల్ రెడ్డి, మంగయ్యల అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ జయమ్మతో పాటు గ్రామ రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓట్లు కాదు.. మా ఆరోగ్యం ముఖ్యం "మా ఆరోగ్యం, మా పిల్లల భవిష్యత్తు కంటే ఓట్లు మాకు ముఖ్యం కావు. పన్నెండేళ్లుగా అధికారులు, పాలకులు హామీలే ఇస్తున్నారు తప్ప కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదు. అందుకే ఈసారి ఎన్నికల ప్రక్రియకే దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాం" అని గ్రామ రైతు ప్రతినిధులు స్పష్టం చేశారు. 2012లో కాలుష్యం నిరూపితమైనప్పటికీ నేటికీ నల్లకుంట చెరువు గులాబీ రంగులోనే ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) జోక్యం చేసుకున్నా, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో క్యాన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గ్రామస్తుల డిమాండ్లు హెటెరో డ్రగ్స్ యూనిట్-1తో పాటు ఇతర కాలుష్య కారక పరిశ్రమలను వెంటనే మూసివేయాలి. 2025లో సేకరించిన నీటి నమూనాల ల్యాబ్ రిపోర్టులను తక్షణమే బహిరంగపరచాలి.



కాలుష్య బాధితులకు వెంటనే వైద్య సదుపాయాలు, తగిన నష్టపరిహారం అందించాలి. రైతులకు 2012 నుంచి ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని లెక్కగట్టి పరిహారం చెల్లించాలి. గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ గాలి, నీరు, వాయు కాలుష్యంతో జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీజేఏసీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్ హాజరై దోమడుగు గ్రామస్తుల పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు "కాలుష్యం పోయే వరకు " ఓటు వేసే ప్రసక్తే లేదు అంటూ నినాదాలు చేశారు.

# బొల్లారంపోలీస్ స్టేషన్ తరలింపు నిలిపివేయాలి: మంత్రి దామోదరకు బొల్లారం కాంగ్రెస్ నాయకుల వినతి

**బొల్లారం, జనవరి 04(ప్రజా స్వరం)**

ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను అమీన్పూర్‌కు తరలించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని బొల్లారం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు వి. చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పోలీస్ స్టేషన్‌ను యథావిధిగా బొల్లారంలోనే కొనసాగించాలని, పారిశ్రామిక వాడలో లా అండ్ ఆర్డర్ వ్యవస్థ బలోపేతంగా ఉండాలంటే పోలీస్ స్టేషన్ అక్కడే ఉండటం అత్యంత అవసరమని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ తరలిస్తే ప్రజలకు భద్రత, భరోసా దెబ్బతింటుందని వారు వివరించారు. నాయకుల విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య, పాండు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకుడు బషీర్, శంకర్, శీను, రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్..

**నార్సింగి జనవరి 04 (ప్రజా స్వరం)**



నార్సింగి మండల కేంద్రం లోని బీసీ హాస్టల్ 65మంది విద్యార్థులకు దుప్పట్లను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పంపిణీ చేశారు. శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు చలికి ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పుష్ప గుచ్చాలకు బదులు విద్యార్థులకు ఉపయోగ పడేలా దుప్పట్లు రగ్గులు అందించాలన్న కోరిక మేరకు స్పందించిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర సందర్భంగా పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ లలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో చదువుకునేలా వాతావరణాన్ని ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుజాత సిబ్బంది పాల్గొన్నారు.



# నవోదయలో యూత్ పార్లమెంట్ కు రావాలని ఎంపీ కి ఆహ్వానం

- **ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ప్రిన్సిపాల్, బీజేపీ నాయకుడు**

**గజ్వేల్ /వర్గల్ జనవరి 04 ప్రజస్వరం**

వర్గల్ నవోదయ విద్యాలయం లో ఈ నెల 6 తేదీ నిర్వహించే యూత్ పార్లమెంట్ కు మెదక్ ఎంపీ రావాలంటూ రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక నవోదయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ అందజేశారు. వారితో పాటు మండల బీజేపీ అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి, శ్యామ్ సుందర్ అందజేశారు.



# కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు..

- **మార్కుక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి**

**గజ్వేల్ /మార్కుక్ జనవరి 04 ప్రజస్వరం**

ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నివాసం వద్ద నానా హంగామా చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని మర్కుక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఎలాంటి సమాచరం లేకుండా కేసీఆర్ నివాసం ముందు హడావుడి చేసి భయబ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించిన డిసిసి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై తక్షణమే కేసు బుక్ చేయాలని తెలిపారు.ఇవాళ అధికారంలో ఉన్న వాళ్లు మా నాయకుడిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.వాళ్ళ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయమని అడగాలి కానీ ఇలా ధర్నా లు రాస్తారోకోలు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా గత 10సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేశామన్నారు. ఒకవేళ ఇప్పుడు అంతకు మించి అభివృద్ధి చేయాలి కానీ ఇలా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అఖిల రాజ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**దౌల్తాబాద్ జనవరి 4( ప్రజాస్వరం ) :**


ఆపదలో ఉన్న కుటుంబాలకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించడం అభినందనీయమని ముబారస్ పూర్ సర్పంచ్ విజయ స్వామి పేర్కొన్నారు. మండలం ముబారస్ పూర్ గ్రామానికి చెందిన కురిందల భూమయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ వెంటనే ఫౌండేషన్ మండల అధ్యక్షులు కోరే శేఖర్ ద్వారా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం సమకూర్చారు. మండల కమిటీ బాధిత కుటుంబానికి ముబారస్ పూర్ సర్పంచ్ విజయ స్వామి, ఉప సర్పంచ్ రాజు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ స్వామి మాట్లాడుతూ ఆపద సమయంలో ఫౌండేషన్ తోడునీడగా నిలుస్తుండడం గొప్ప విషయం అన్నారు. మానవత్వం అంతరించి పోతున్న తరుణంలో సాటి మనుషులకు సేవ చేయాలనే అఖిల రాజ్ ఫౌండేషన్ ఆలోచన ఎందరికో స్ఫూర్తి అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు లక్ష్మణ్, ఫౌండేషన్ మండల సెక్రటరీ కర్ణాకర్, దార స్వామి, ఫౌండేషన్ సభ్యులు విజయ్, నర్సిములు,యాదగిరి, షాదుల్ల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా కొనయిపల్లి మన్నే కళ్యాణ్...

**తూప్రాన్ జనవరి 05 (ప్రజాస్వరం) న్యూస్ ప్రతినిధి శివకుమార్ :**

నూతన సర్పంచుల ఫోరమ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గా మనోహరబాద్ మండలం కోనాయపల్లి గ్రామానికి చెందిన మన్నే కళ్యాణ్ ముదిరాజ్ ను ఎన్నుకున్నట్టు రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఆశాదీపక్ రెడ్డి తెలిపారు.ఆదివారం నాడు మాసాయిపేట లో జిల్లా సర్పంచుల వ్యవస్థాపక అధ్యక్షుడు భూమన్నా యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు ఆశాదీపక్ రెడ్డి ఆధ్వర్యంలో మన్నే మన్నే కళ్యాణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జిల్లా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో నాకు ఇంత పెద్ద హోదా దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను అని జిల్లా సర్పంచుల సమస్యల కోసం నిరనతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ముక్యంగా గాజ్వెల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహాయ సహకారాలతో నేడు జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నియమించారాని అందుకు ఆయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో జిల్లా లోని పలు గ్రామల సర్పంచ్ లు పాల్గొన్నారు



# ప్రశాంతంగా టెట్ పరీక్ష...

- **200 మందికి 119 మంది హాజరు...**
- **81 మంది గైర్హాజరు**

**మెదక్ జనవరి 04 (ప్రజా స్వరం)**




నర్సాపూర్ పట్టణంలోని బివిఆర్ఐటి లో నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో విజయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లాలో పరీక్ష నిర్వహణకు ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా రెండో రోజులో భాగంగా మొదటి పేపర్ కు 100, రెండో పేపర్ కు 100 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటి పేపర్ కు 48 మంది హాజరు కాగా మధ్యాహ్నం నిర్వహించే పరీక్షకు 71 మంది హాజరైనట్లు చెప్పారు. మొత్తం 119 మంది హాజరు అయినట్లు వెల్లడించారు. 81 మంది గైరాజర్ అయినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి పరామర్శ

**కాప్రా జనవరి 04(ప్రజాస్వరం):**

కాప్రా సర్కిల్ పరిధిలోని డా ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నందీశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే న్యూ శ్రీనివాస నగర్ కాలనీ నివాసి ముప్పన తారకేశ్వరరావు తండ్రి 10వ రోజు కార్యక్రమం సందర్భంగా తారకేశ్వరరావు కుటుంబాన్ని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, కుటుంబాలకు పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆకస్మికంగా కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, ఈ దుఃఖాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూ శ్రీనివాస నగర్ కాలనీ అధ్యక్షుడు రహమతుల్లా వారియర్, పీవీవీ సత్యనారాయణ, బి. ప్రవీణ్ కుమార్, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ ఎన్. శేఖర్, షేక్ గౌస్, భద్రగామ నరసింహ, ఎస్.ఎం. సాహెబ్, కిరణ్, ప్రభాకర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కాలనీ వాసులు హాజరై కుటుంబాలకు సానుభూతి తెలిపారు.



## వనపర్తి మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల కన్వీనర్‌గా లోకనాథ్ రెడ్డి

- **కో-కన్వీనర్ లు గా శ్రీ శైలం, బచ్చు రాము.**

**వనపర్తి, జనవరి 04(ప్రజాస్వరం):**

వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సమర శంఖం పూరించింది. ఆదివారం జిల్లా కేంద్రంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం రాకాసి లోకనాథ్ రెడ్డి స్వగృహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన మేరకు వనపర్తి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల కన్వీనర్‌గా రాకాసి లోకనాథ్ రెడ్డిని, కోకన్వీనర్‌గా శ్రీశైలం,బచ్చు రాములును అధికారికంగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో బూత్ కమిటీల బలోపేతం, ఇంటింటి ప్రచారం, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేకంగా చర్చించారు. వనపర్తి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, భాషట్టి శ్రీనివాసులు, బండారు కుమారస్వామి, సీతారాములు, మాజీ పట్టణ అధ్యక్షులు, సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి జంగం సురేందర్, ఆగు పోగు కుమార్, సరోజ, కాటమోని కృష్ణ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, వెంకటేష్ నాయుడు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు లక్ష్మీ, రాములు, కవిత, రాయన్న సాగర్, పి.యం. రాము, పికిల్లి రాములు, కేశవాచారి, మంజుల, గోపాల్ యాదవ్, రాఘవేంద్ర నాయుడు, కొమ్ము శ్రీనివాసులు, మహేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దంతోజు నవీన్, నల్లవతుల అరవింద్, ఉందే కోటి అంజి, కడమంచి శివ, గగనం శివ, కోన శ్రీకాంత్, చిన్న రాయుడు, పవన్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎన్. రవికుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చాణక్యతో పాటు బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పులమాద్రి వారి ఓణీల వేడుకకు హాజరైన బీఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం

**దమ్మపేట, జనవరి 04(ప్రజా-స్వరం):**



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కోడిసేలగూడెం గ్రామంలో పులమాద్రి వెంకటేశ్వరావు-నీలవేణి దంపతుల కుమార్తెలు దుర్గాభవాని, నేహశ్రీల ఓణీల వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సోయం వెంకన్నబాబు, సోయం సత్యనారాయణ, కీసరి మల్లికార్జునరావు, ఉకే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటున్న బెల్ట్ షాపులు.... నిద్ర వ్యవస్థలో ఎక్సైజ్ శాఖ





- పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్న బెల్ట్ షాపులు
- పరదా కట్టు......బెల్ట్ షాప్ పెట్టు
- అడ్డు అదుపు లేని బెల్ట్ షాపులతో... విసిగిపోతున్న స్థానిక ప్రజలు
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు

**కుత్బుల్లాపూర్ జనవరి 04(ప్రజాస్వరం):**

కాంగ్రెస్ మేనిఫెస్టో ఎన్నికల ముందు హామీలలో భాగంగా బెల్ట్ షాపులు పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ అలంకారప్రాయంగానే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అమలకు నోచుకోవడం లేదని చాలా విమర్శలు వినిపిస్తున్నాయి.

గల్లి గల్లి బెల్ట్ షాప్... మాకు నో టైమింగ్స్ నో ఎమ్మార్పీ రేట్స్... తెలంగాణ ప్రభుత్వం వైన్ షాపులకు టెండర్లు వేసి మరి లక్కీ డ్రా ద్వారా వైన్ షాపులను కేటాయిస్తుంది. కానీ ఈ వైన్ షాపులకు అనుసంధానంగా అనేక బెల్ట్ షాపులు గల్లీకి నాలుగు నుండి ఐదు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఈ తతంగం అంతా కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పరిధిలో జరుగుతుంది. వైన్ షాపులు మరియు బార్లు సమయపాలన పాటిస్తూ ఉంటారు. కానీ బెల్ట్ షాపు వారు మాత్రం ఎనీ టైం మందు, 3 నైంటిలు 6 క్వాటర్లతో 24 గంటలు బెల్టు షాపులు మందుబాబులతో దర్శనమిస్తుంటారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బెల్ట్ షాపులను మహిళలు కూడా నిర్వహిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో రాత్రి సమయాలలో మహిళలు దగ్గర ఉండి మద్యం అమ్మకాలు చేస్తూ ఉన్నారు. కొన్ని సందర్భాలలో బెల్ట్ షాపుల దగ్గర గొడవలైన సందర్భాలు చాలా ఉన్నాయి.

**నిత్యవసర సరుకుల్లా**

**ఎమ్మార్పీ రేటుకు 20 శాతం అదనంగా తీసుకుంటున్న బెల్ట్ షాప్ వారు**

మద్యం షాపుల్లో ఎమ్మార్పీ రేటుకు మద్యం అమ్ముతున్నప్పటికీ బెల్లు షాపుల్లో మాత్రం రేట్లను 10 నుంచి 20 శాతం పెంచి విక్రయాలు జరుపుతున్నారు. ప్రత్యేకంగా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులను నియంత్రించడంలో ఘోరంగా విఫలమయ్యారని చెప్పకోవచ్చు. కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారుల పనితీరు చూస్తూ ఉంటే ఎక్సైజ్ అధికారులు ఆఫీసుకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కానీ ఏనాడు కూడా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుంది అని దాడులు నిర్వహించిన దాఖలాలు మాత్రం ఎక్కడ కూడా కనిపించడం లేదు. అంతో ఇంతో పోలీసులు మాత్రం అక్కడక్కడ తనిఖీలు నిర్వహించి వారి పైన కేసులు నమోదు చేస్తున్నారు.

**కిరాణా షాపుల్లో మద్యం అమ్మకాలు**

ఈ మద్యం వ్యాపారం బెల్టు షాపుల ద్వారా ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. కిరాణ షాపుల్లోనే నిత్యవసర సరుకుల మాదిరిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారు. అధికారులు మాత్రం బెల్టు షాపుల నిర్వహణపై ఉక్కుపాదం మోపుతాయని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రతి గల్లీలో రెండు నుంచి ఐదు వరకు మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. ఈ విషయం ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినా పట్టనట్లు ఉంటున్నారు. నామమాత్రంగా అప్పుడప్పుడు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.

**అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు**

బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.



**బెల్ట్ షాపులు నడుస్తున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్న కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతుండటంతో ఎక్సైజ్ శాఖ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నివాస ప్రాంతాల్లో, కాలనీల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రాంతంలోని పలు కాలనీల్లో బెల్ట్ షాపులు బహిరంగంగా నడుస్తున్నాయని, రోజంతా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. బెల్ట్ షాపుల నిర్వాహకులు అధికారుల భయమే లేకుండా బహిరంగంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. అప్పడప్పుడు జరిగే దాడులు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.బెల్ట్ షాపులు ఇలాగే బహిరంగంగా నిర్వాహకులు నడిపిస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కుత్బుల్లాపూర్‌లో బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మేల్కొని అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపకపోతే ప్రజా ఆగ్రహం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కొందరు బెల్ట్ షాప్ యజమానులు మాత్రం బహిరంగంగానే డిపార్ట్మెంట్ వాళ్ళు వచ్చి వెళ్తారు అని చెప్పకువస్తున్నారు?. ఇది ప్రస్తుతం కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారుల పనితీరు ఇలా ఉన్నదని చెప్పకోవచ్చు.

**వైన్ షాపుల నుండి విచ్చలవిడిగా.... బెల్ట్ షాపుల వారికి అమ్మకాలు**

అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. కుత్బుల్లాపూర్ లోని దుండిగల్, సూరారం, గండి మైసమ్మ, బాచుపల్లి, బౌరంపేట్, కుత్బుల్లాపూర్, కొంపల్లి, దూలపల్లి, సుచిత్ర, చింతల్, ఐడిపిఎల్, జగదిరిగుట్ట సుభాష్ నగర్ ప్రాంతాలలో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. బెల్ట్ షాపులు ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు.. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ ఆబ్కారీ శాఖ అధికారులు స్పందించి వెంటనే బెల్ట్ షాపులపై మూసి వేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దమ్మపేట గౌడయూత్ కమిటీ ఎన్నికలు

**దమ్మపేట జనవరి 04(ప్రజాస్వరం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట గౌడ సంఘం కార్యాలయంలో దమ్మపేట గౌడయూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో యార్లగడ్డ మణికంఠను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పానుగంటి సందీప్, గౌరవ సలహాదారుడిగా పానుగంటి మణికంఠను నియమించారు. కోశాధికారిగా మట్టా మధు ఎన్నికయ్యారు. అలాగే సింహాద్రి సాయి, యార్లగడ్డ రాజా సహా ఇతర సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎన్నికల అనంతరం అధ్యక్షుడు యార్లగడ్డ మణికంఠ మాట్లాడుతూ యువత భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గౌడయూత్ కమిటీ సభ్యత్వ రుసుమును రూ.100గా నిర్ణయించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 11న దమ్మపేట గౌడ బజారులో ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా రూ.5,000, రెండో బహుమతిగా రూ.3,000, మూడో బహుమతిగా రూ.2,000 అందజేయాలని నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, పానుగంటి మణికంఠ, గొల్లపల్లి వెంకటేష్, వీరంకి చరణ్, పానుగంటి గణేష్, పానుగంటి లోకేష్, మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, పానుగంటి శ్రీరామ్, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, సిరిబత్తుల భూషణం, మిడత వేణు, జి. ప్రసన్నకుమార్, వీరంకి చెన్నరావు తదితరులు పాల్గొన్నారు.



## బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు




**కుత్బుల్లాపూర్ జనవరి 04(ప్రజక్షేత్రం):**

దుండిగల్ సర్కిల్ 295 డివిజన్ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించడమే నా లక్ష్యం కాలనీ ప్రజలకు ఎటువంటి సమస్యలున్న ప్రజలకు అందుబాటులో నేను ఉంటానని అన్నాడు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ జివేందర్ రెడ్డి, మిద్దెల యాదిరెడ్డి, నర్సారెడ్డి బాల్ రెడ్డి, విజయ్ గౌడ్, ఎఆర్ సాదు యాదవ్, సురేష్ కుమార్, సాల్మన్ రాజ్, వెంకటేష్ గౌడ్, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999